తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
11 మే 2025
పేజీలు : 10



# వెట్టి చాకిరి..

- పార్ట్ టైం స్వీపర్లకు ఉద్యోగ భద్రతా కరువు
- యేళ్లు గడుస్తున్నా రేగ్యులర్ చేయని ప్రభుత్వాలు
- సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి





**నంగునూరు, మే 10 (జనం సాక్షి)**
మూడున్నర దశాబ్దాల క్రితం పార్ట్ టైం స్వీపర్లుగా ఉద్యోగంలో చేరారు. అప్పుడు వారి 'జీతం' నెలకు కేవలం 75 రూపాయలు మాత్రమే. దశాబ్దాలు గడిచినా వారికి నేటికీ రెగ్యులర్ స్కేల్ మంజూరు చేయలేదు. పాలకులు అప్పుడో వంద, ఇప్పుడో యాభై రూపాయలు జీతం పెంచారే తప్ప.. వారిపై కనికరం చూపలేదు. సర్వీసును క్రమబద్ధీకరించలేదు. ఇంత అన్యాయం జరుగుతున్నా ఉమ్మడి రాష్ట్రంలో స్వీపర్ల సమస్యను పరిష్కరించాలని సంఘాలు ఉద్యమించలేదు. ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేదు. అసలు వారి పక్షాన నిలబడి గట్టిగా కొట్లాడిన నాథుడే లేదు.

**ఇల్లు గడవడమే కష్టంగా ఉంది**
**- జంగిటి రాములు, దివ్యాంగుడు, స్వీపర్, నంగునూరు**

ప్రభుత్వం ఇచ్చే రూ.5,200 లతో ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. ఇంత వరకు సొంత ఇల్లు కట్టుకోలేదు. పిల్లల పెళ్లిళ్లు చేసేందుకు డబ్బులు లేని దీనావస్థలో ఉన్నాం. మాలో ఎక్కువ మంది దళితులు, బలహీన వర్గాల వారే ఉన్నారు. వికలాంగులు ఉన్నారు. అందుకే మా గోడు ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. సమస్యల పరిష్కారం కోసం ఒక్కసారి హైద్రాబాద్‌కు వెళ్లి వస్తే నెల జీతం ఖర్చుయిపోతుంది. సీఎం రేవంత్ రెడ్డి దయతలచి రెగ్యులర్ చేయాలి.

**పార్ట్‌టైం ఉద్యోగులుగా గుర్తించడం సరికాదు**
**- కట్కూరి యాదగిరి, దివ్యాంగుడు, స్వీపర్,**

రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు పూటలా 2018 వరకు 25 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేశాం. వెట్టిచాకిరీ చేయించుకుని రిటైర్‌మెంట్ దశలో రెగ్యులర్ చేయాల్సి వస్తుందని పార్ట్ టైం సిబ్బందిగా ముద్ర వేయడం న్యాయం కాదు. రోజుకు కేవలం రూ.150 ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దినసరి కూలీలకు కూడా రూ.400 నుంచి 600 చెల్లిస్తున్నారు.



# అర్హులందరికీ పథకాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**
**- 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత**

**బిజినేపల్లి మే 10 జనం సాక్షి :**
అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అందించి అండగా ఉంటామని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఆయా గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను, 22 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, పలువురు రైతులకు సబ్సిడీ స్ప్రింకర్ల సెట్లను అందజేసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పక్ష పార్టీల నాయకులకు ప్రజలకు అందుతున్న ఫలాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహా విద్యుత్, సబ్సిడీ రుణాలు అర్హులైన అందుతుండడంతో ప్రజలు తమ వైపు చూసే అవకాశం లేకుండా పోతుందన్నా ఆందోళనతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని సూచించారు. రాబోయ్యే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ ప దకాలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, తహసీల్దార్ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ వారతి, భగవంత్ సాగర్, కాంగ్రెస్ మండల అధ్యకుడు మిద్దె రాములు, మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, శ్రీశైలం, రాగి మధుసూదన్ రెడ్డి, గోవిందు రామకృష్ణ మ క్తార్, జయకృష్ణ వంగ రామన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఖలీల్, నిరంజన్ రావు, నరేందర్ గౌడ్, గోవా శేఖర్, ఈర్ల శ్రీకాంత్, కత్తె ఈశ్వర్, వెంకటేష్ గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో హరీశ్ రావు

**నంగునూరు, మే 10 (జనం సాక్షి):**
నంగునూరు మండలంలో దేవుని నర్మెటగా ప్రసిద్ధి చెందిన నర్మెట గ్రామంలో జరుగతున్న శ్రీ లక్ష్మణ సమీప సీతా రామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి నూతనంగా నిర్మించిన ద్వారాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ళబండి వెంకట రమణ చారి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో హరీశ్ రావుకు ఆలయ పూజారులు స్వాగతం చెప్పి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం హరీశ్ రావుకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హరీశ్ రావును సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడమే కాక, ఆలయం చుట్టూ ప్రహరీ గోడకు గ్రిల్స్‌తో పాటు, ద్వారాలను



స్వంత ఖర్చులతో నిర్మించిన ఆలయ కమిటీ చైర్మన్ రాళ్ల బండి వెంకట రమణాచారి దంపతులను హరీశ్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు సుశీల, మాజీ ఎంపీపీలు జాప శ్రీకాంత్ రెడ్డి, దువ్వల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు కూతురు రాజిరెడ్డి, పుప్పాల నారాయణ, శనిగరం బాబు, మాజీ సర్పంచులు నార్లపురం శ్రీనివాస్, నాయిని రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకుడు నార్లపురం రామ్మోహన్ నాగిళ్ల చంద్రశేఖర్ గోవిందారం రవి బిక్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

**గద్వాల నడిగడ్డ, మే 10 (జనం సాక్షి)**



తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ నుండి లైసెన్స్‌సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతు న్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైనఅభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయ వచ్చని, ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. దరఖాస్తుల సమర్పణకు ఈనెల 17 వరకు మీ సేవ కేంద్రాల్లో మాత్రమే అప్లై చేసుకోవాలనీ, అర్హత కలిగినటు వంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మె ంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్‌ని సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకుంటాం

- ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు
- వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం రాజేంద్ర ప్రసాద్ యాదవ్



**శ్రీరంగాపూర్ మే 10 (జనం సాక్షి)**
రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం అని, ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు అని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అన్నారు. శనివారం శ్రీరంగాపురం మండల కేంద్ర పరిధిలోని వెంకటాపూర్ ఎక్స్ రోడ్ దగ్గర కొంతమంది రైతులను మాయమాటలు చెప్పి బిఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారన్నారు. గత బిఆర్ఎస్ తో పోల్చుకునే రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుకు రైతాంగం ఆశీర్వదాం ఎంతో ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీలకతీతంగా సేవ చేయాలనేది సంకల్పం ఉందన్నారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం రాజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు రాముడు యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోవింద్, మండల ఉపాధ్యక్షులు విష్ణు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామ రాజు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మదిలేటి, పట్టణ ఎస్సీఅధ్యక్షులు శ్రీను, వనపర్తి జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్ ఎస్ పురుషోత్తం యాదవ్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# వైభవంగా మహా చండీ మహోత్సవం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన మూడ్ కిషన్

**నిజాంపేట్ మే 10 (జనం సాక్షి)**

నిజాంపేట్ మండలంలోని బల్కం చెల్క తండా గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి శ్రీ సేవలాల్ మహారాజ్ మందిరంలో శనివారం 20వ మహా చండీ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా చండి మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి పాలాభిషేకం, గణపతి పూజ నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మండలి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మాట్లాడుతూ ఆలయంలోని జ్వాలాముఖి సేవాలాల్ మహారాజ్ను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు. పాకిస్తాన్ భారతదేశం మధ్య వార్ జరగడంతో భారతదేశ ప్రజలందరూ ఆర్మీ జవాన్లు ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని వేడుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మనోజ్ శర్మ, అనిల్ పంతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోని బోరు మోటర్ చోరీ

**రేవల్లి, మే 10 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన బాలకృష్ణ చారి ఇంట్లో ఉన్న బావి మోటార్ ను శనివారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని బాలకృష్ణ చారి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని రేవల్లి ఎస్ఐ రజిత తెలిపారు.

## నేడు అమరవాయికు చిన్న జీయర్ స్వామి

**మల్దకల్ మే10(జనంసాక్షి)**

మండలంలోని అమరవాయి గ్రామానికి ఆదివారము చిన్న జీయర్ స్వామి వస్తున్నట్లు జిల్లా వికాస్ తరంగిణి అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. కావున స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కుటుంబ కలహాలతో మహిళ మృతి

**రేవల్లి, మే 10 (జనంసాక్షి):** కుటుంబ కలహాలతో మహిళ మృతి చెందిన ఘటన రేవల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు.. గొర్ల శారదమ్మ భర్త మల్లయ్య, వయసు 40 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ, రేవల్లి గ్రామం, వృత్తి కూలి పని, వీరికి ఒక కూతురు, ఒక కుమారుడు కలరు. వీరు అప్పుడప్పుడు చిన్న చిన్న గొడవ జరుగుతుండేవి. గొడవలు జరిగి, మనస్థాపం చెంది జీవితంపై విరక్తి చెంది, గోపాల్ పేట గ్రామంలో కళ్ళు, పెట్రోలు తాగి చనిపోయింది. భర్త మల్లయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిర్వహించి, బంధువులకు అప్పగించామని గోపాల్ పేట్ మండల ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# చెక్ పోస్ట్ దగ్గర అప్రమంతంగా ఉండాలి

**సీఐ రామ్ లాల్**



**కృష్ణ, మే10 (జనం సాక్షి):** రబీ సీజన్ సందర్భంగా పొరుగు రాష్ట్రం నుండి నారాయణపేట జిల్లాకు వరి ధాన్యం రాకుండా కృష్ణ మండలం పరిధిలోని,167 జాతీయ రహదారిపై, చెక్ పోస్ట్ ఏర్పాటు చేయగా శనివారం సాయంత్రం మక్తల్ సీఐ రామ్ లాల్ కృష్ణ బ్రిడ్జి బార్డర్ చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేయక కర్ణాటక నుండి వస్తున్న వరి ధాన్యంతో కూడిన లారీని తిప్పి పంపించాలని తెలిపారు. చెక్ పోస్టు దగ్గర ఉన్న పోలీస్, రెవెన్యూ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక నుండి వారి ధాన్యంతో ఉన్న వాహనాలను నారాయణపేట జిల్లాలోకి అనుమతించరాదని సూచించారు. చెక్ పోస్ట్‌ల వద్ద 24ఐ7 అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. వాహనాలకు సంబంధించిన ప్రతి వాహన నంబర్లను రిజిస్టర్లు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యంతో వాహనాలు వస్తే రిటర్న్ పంపించాలి లేదా రెవెన్యూ అధికారులకు అప్పగించాలని తెలిపారు.

# నర్సాపూర్ ఆర్టీసీ బస్టాండ్‌లో బంగారం చోరి

**నర్సాపూర్ మే 10 (జనం సాక్షి)**

నర్సాపూర్ ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం ప్రయాణికురాలి బ్యాగులో నుండి ఆరు తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా... వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన నాళ్లచెరువు అనసూయ కౌడిపల్లి మండలం వెంకటరావుపేటలో తన తమ్ముని కొడుకు పెళ్లికి కోసం వెల్దుర్తి నుండి నర్సాపూర్‌కు ఆర్టీసీ బస్సులు బయలుదేరింది. నర్సాపూర్ బస్టాండ్‌లో బస్సు దిగి తన బ్యాగులో ఉన్న వస్తువులను సరి చూసుకుంది. అనసూయ వెంకట్రావు పేటకు వెళ్ళిందుకు మెదక్ ఆర్టిసి బస్సులో ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె బ్యాగ్‌లో నుండి ఆరు తులాల బంగారు ఆభరణాలు దొంగలించారు. నర్సాపూర్ బస్టాండ్ నుండి కొద్ది దూరం బస్సు వెళ్ళగానే ఆమె బ్యాగు ఓపెన్‌గా కనిపించడంతో అనుమానంతో అందులోని ఆభరణాలను చూసు కోగా కనిపించలేదు. వెల్దుర్తి నుండి నర్సాపూర్ వచ్చి బస్టాండ్‌లో దిగిన అనంతరం కూడా బ్యాగులో ఉన్న ఆభరణాలు ఉన్నాయని బోరుణ విలపిస్తూ తెలిపింది. వెంకట్రావుపేటకు వెళ్లేందుకు బస్సు ఎక్కి సమయంలో బాగా రద్దీ ఉంది. అప్పుడే ఆభరణాలు అపహరించారని తెలిసింది. కంటతడి పెడుతూ అరవడంతో ఆర్టీసీ డ్రైవర్ బస్సును తిరిగి నర్సాపూర్ బస్టాండ్ లోకి తీసుకోవచ్చాడు. ఆర్టీసీ కంట్రోలర్, బంధువుల సహాయంతో నర్సాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని బస్టాండ్ లోని సీసీ కెమెరాలు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లింగం తెలిపారు.

# వీర జవాన్లకు నివాళ్లు ..




**- పరిధిలోని మహమ్మదాబాద్.గాధిర్యాల్ గ్రామాలలో కొవ్వొత్తులతో ర్యాలీ**

**మహమ్మదాబాద్ మే 10 (జనంసాక్షి):** పాకిస్తాన్‌తో యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. మన దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. మహ్మదాబాద్ మండలం గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ ఎంపీటీసీలు అక్బర్, వేణు గౌడ్, నరసింహులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పవన్ కుమార్, సి కేశవులు, సత్తయ్య , చెన్నయ్య, రాములు, మహమ్మద్ బాబా, పప్పు డీలర్ శివ యాదయ్య వెంకటయ్య, హన్మంతు, శ్రీనివాస్, జనార్దన్, షాఫి, బాబు, రవీందర్,గ్రామ పెద్దలు యువకులు పెద్ద పిల్లలు ఎత్తున పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ నరసింహ స్వామి జయంతి

**గద్వాల్ రూరల్ మే 10, జనంసాక్షి**

జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పెద్ద అగ్రహారం నందు వెలసిన అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. నేడు స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సకల దోషాలు హరించేటటువంటి శ్రీ నరసింహ,మహాలక్ష్మి,సుదర్శన మహాయాగం 50 జంటలతో నిర్వహించారు. నరసింహస్వామి నామస్మరణతో భక్తుల సందడితో కిటకిటలాడిన దేవాలయం శనివారం నుండి ప్రారంభమై రెండు రోజులపాటు శ్రీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నారు.

# 12న గురు గంగాధర మహాస్వామి పుణ్య స్మరణోత్సవం



**సంగారెడ్డి మే 10 (జనం సాక్షి)**



మండలంలోని తంగెడుపల్లి గ్రామ శివారులోని శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం,శ్రీ శ్రీ పూజ్య గురువర్యులు షరస్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ గురు గంగాధర మహాస్వామి 3వ పుణ్య స్మరణోత్సవము ఈనెల12 సోమవారంశ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట లో నిర్వహిస్తున్నట్లు శేటస్థల బ్రహ్మ శ్రీ శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి తెలిపారు. 13 మంగళ వారం నుండి 17 శనివారము వరకు డాక్టర్ మహంతయ్య స్వామి చే ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ గురు గంగాధర మహాస్వామి మఠం పట్లూరులో నిర్వహించనున్నారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# స్కూల్ అసిస్టెంట్లకు డివిజన్ కేంద్రాల్లో శిక్షణ ఇవ్వాలి

## - పీఆర్‌టీయూ



**నంగునూరు, మే 10 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణను పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ స్వాగతిస్తోందని ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ తెలిపారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ శిక్షణలు జిల్లా కేంద్రంలో కాకుండా డివిజన్ కేంద్రాల్లో నిర్వహిస్తే అందరికీ సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉపాధ్యాయులకు వృత్యంతర నైపుణ్యాల మెరుగుదల, విద్యార్థుల నమోదు పెరుగుదల కోసం చర్యలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. దీంట్లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ మారుతున్న కాలాను గుణంగా వేసవి సెలవుల్లో ప్రతి ఉపాధ్యాయునికి శిక్షణ అందించాలనే కార్యక్రమాన్ని పిఆర్టియు స్వాగతిస్తుందని చెప్పారు. ఎండల తీవ్రత వల్ల జిల్లాలోని నలు మూలల నుండి ఉపాధ్యాయులందరినీ జిల్లా కేంద్రానికి స్కూల్ అసిస్టెంట్ల శిక్షణ కోసం రప్పించడం ఇబ్బందికరంగా మారుతుందని తెలిపారు. దీనికి తోడు జిల్లా కేంద్రంలో అందర ఉపాధ్యాయులకు ఒకేసారి ఏర్పాట్లు చేయడం కూడా కష్టమవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ డివిజన్ల వారీగా నిర్వహించాలని కోరారు. డివిజన్ కేంద్రాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి, ఉపాధ్యాయులు వారి స్వస్థలాలకు సమీప డివిజన్ కేంద్రంలో పాల్గొనేటట్లు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఉపాధ్యాయులకు ఇబ్బందులు తగ్గుతాయని చెప్పారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శిక్షణను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తీవ్రమైన ఎండల దృష్ట్యా శిక్షణ కేంద్రాల్లో నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పలువురికి మాజీ ఎంపీ రావుల ఆర్థికసాయం



**వనపర్తి, మే 10 (జనంసాక్షి):**
మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి శనివారం వనపర్తి పట్టణంలోని పలువురికి ఆర్థిక సాయం చేశారు. త్వరలో జరుపుకోనున్న స్థానిక కోట మశమ్మ పండుగ నిర్వహణ ఖర్చుల కోసం రూ. 15,000 లను బీఆర్ఎస్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి ఫోన్ ద్వారా హమాలీ సోదరులతో మాట్లాడుతూ మొదటి నుండి కార్మికులకు అన్ని విధాలుగా ఉన్నామని, రాబోవు రోజుల్లో కూడా తన సహకారం ఉంటుందని తెలిపారు. ఐకమత్యంతో పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బజారు హమాలీ సంఘం అధ్యక్షుడు ఆడమ్ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి ఎం.విష్ణు, శివ, లక్ష్మయ్య,రాజు,రాములు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్థానిక 22వ మున్సిపల్ వార్డుకు చెందిన తాపీ మేస్త్రీ గుంటి శ్రీనివాసులు అనారోగ్యంతో మరణించిన విషయం మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద ద్వారా తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు రూ. 5వేలు వితరణగా పంపించారు.

# వేర్వేరు కుటుంబాలకు సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యుల వితరణ





**గద్వాల నడిగడ్డ, మే 10 (జనం సాక్షి)**
శ్రీ రంగాపూర్ గ్రామానికి చెందిన రంగస్వామి కుటుంబానికి, రాజోలి గ్రామానికి చెందిన సుధాకర్ కుటుంబానికి వేర్వేరుగా శనివారము సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు నిత్యవసర సరుకులు, కొంత నగదును వారికి అందజేసినట్లు సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు తెలిపారు. వివరాల్లోకెళ్తే.. "వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన రంగస్వామి గత నాలుగు నెలల క్రితం తీవ్ర మైన అనారోగ్యం చనిపోవడం జరిగిందనీ, భార్య ముగ్గురు ఆడపిల్లలు వీరిలో ఇద్దరు పిల్లలకు పెళ్లి చేయడం జరిగిందనీ, ఇంకొక అమ్మాయి ఇంటర్మీడియట్ చదువుతుందనీ, కుటుంబ యజమాని చనిపోవడంతో కుటుంబ పోషన కొరకు 10 రూపాయల నిత్యావసర సరుకులు రూ.15,500 నగదును అమ్మాయి కాలేజ్ ఫీజు ఇచ్చినట్లు వారు తెలిపారు. అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండల కేంద్రానికి చెందిన బి. సుధాకర్ కొన్ని నెలల క్రితం పెరాల్సిస్ వచ్చి ఇంటికెకే పరిమితమయ్యాడనీ, దీంతో కుటుంబ పోషణ భారమైనందున కుటుంబ నిమిత్తమై ఆర్థిక సహాయం కోసం వారికి 10 వేల రూపాయల నిత్యవసర సరుకులు, 15,500 ల రూపాయల నగదును వారికి ఇచ్చినట్లు సోషల్ రెస్పాన్సిబిలిటీ సభ్యులు తెలిపారు. ఒక్కో కుటుంబానికి 25,500/- రెండు కుటుంబాలకు కలిపి 51,000/- రూపాయలు అందజేయడం జరిగిందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు శ్రీనివాసులు, నాగరాజు, వినోద్, విజయ్, నగేష్,మధు,ఆంజనేయులు, అశోక్, నరసింహ, మహేష్, వెంకటయ్య, రాజు,అంజి తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యాల్లో మాజీ మంత్రి

**వనపర్తి, మే 10 (జనంసాక్షి):**
మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. వనపర్తి మండలం రాజపేట గ్రామం కట్రావత్ రత్నమ్మ, బొజ్య నాయక్ కుమారుడు రవి నాయక్, సింధు వివాహ రిసెప్షన్‌కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద మందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన గట్టు నారాయణ కుమార్తె అనిత ప్రథానానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మంత్రి వెంట మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జయరాములు, చిట్యాల రాము, ఉపసర్పంచ్ వస్య నాయక్, హన్మ నాయక్, జహంగీర్, జాన్య, సుక్య నాయక్, నరేష్, వసిరాం నాయక్, వెంకటేష్, సునీత,శ్రీనివాస్ యాదవ్,యాది రెడ్డి, గట్టు సతీష్, మెకానిక్ రమేష్, ఉసెనయ్య, విజయం చారి, బొంగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్‌లో సత్తాచాటిన ఆటో డ్రైవర్ కుమారుడు

**శ్రీరంగాపూర్ మే 10 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రం అంబేద్కర్ నగర్‌కి చెందిన జల్లాపురం శాంతయ్య గారి కుమారుడు జె సాయి కృష్ణ బాబు మొన్న ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు గాను 563 మార్కులు రావడం జరిగింది. వనపర్తిలోని సీవీ రామన్ స్కూల్లో చదివి స్కూల్ టాపర్‌గా నిలవడం జరిగింది.




తల్లి వ్యవసాయ కూలీగా, తండ్రి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఒకటో తరగతి నుండి నాలుగవ తరగతి వరకు శ్రీరంగాపూర్ ప్రగతి స్కూల్, ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు మదనాపురం గురుకుల పాఠశాలలో, పదవ తరగతి వనపర్తి సీవీ రామన్ టాలెంట్ స్కూల్ నందు చదివించారు. మంచి మార్కులు సాధించడం పట్ల కాలనీ వాసులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరుతున్నారు.

# గ్రామదేవతలు ప్రజలకు రక్షణ కవచాలు

**- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

**వనపర్తి, మే10 (జనంసాక్షి):**
గ్రామదేవతలు పట్టణ ప్రజలకు కవచాలుగా ఉంటూ రక్షణ కల్పిస్తాయని మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణంలోని పాత బజార్‌లో గల శ్రీశ్రీశ్రీ దక్షిణ కాళికాంబిక కమఠేశ్వర స్వామి ఆలయంలో పూజల సందర్భంగా వినియోగించే వెండి శఠగోపం,తీర్థం గిన్నె,గంటలను వితరణగా అందజేశారు. ముందుగా నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి రావులను సన్మానించారు. మాజీ ఎంపీ కాళికామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత, ఆత్మసంతృప్తి కలుగుతుందని, భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వనపర్తి పట్టణములో ఇటీవల రోడ్ల విస్తరణలో భాగంగా పాతబజార్‌లోని కాళికమాత దేవాలయం నూతనంగా నిర్మించడం సంతోషదాయకం అని రావుల చంద్రశేఖరరెడ్డి అన్నారు. పాత బజార్ నందు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి వల్ల ఆలయాలు నూతన శోభ సంతరించుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల చంద్రశేఖరరెడ్డి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ఉంగ్లం తిరుమల్, సూర్యవంశం గిరి,సునీల్ వాల్మీకి, ఎం.డి.గౌస్, చిట్యాల రాము, నాగేష్,పరుశురాం,బాలరాజు, సూగురు రాము,పోతులపల్లి వెంకటేష్, రామస్వామి,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన నర్సింగ్ విద్యార్థిని కుటుంబానికి బిజెపి ఆర్థికసాయం



**మాగనూర్ మే10 (జనంసాక్షి):**
మృతి చెందిన నర్సింగ్ విద్యార్థిని కుటుంబానికి బిజెపి నేతలు ఆర్థికసాయం చేశారు. మండలంలోని గురు రావు లింగంపల్లి నర్సింగ్ విద్యార్థి ఇటీవల గద్వాలలో జరిగిన బొలెరో ఢీ కొట్టిన ప్రమాదంలో చనిపోవడం విషయం తెలిసిందే. వారి కుటుంబాని శనివారం మక్తల్ నియోజకవర్గం బిజెపి రాష్ట్ర నాయకులు. కొండయ్య, బిజెపి బీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరోల్ల రవికుమార్ పరామర్శించారు. ఆ కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి మట్ట వెంకటయ్య గౌడ్ పరామర్శ

**వెల్దండ మే 10 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మారేపల్లి అలివేల గారు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ ధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిమ్ముల తిరుపతిరెడ్డి, పుట్ట యాదయ్య, గంటల రామకృష్ణ, మారేపల్లి శ్రీను, కొండిగారి శ్రీను ,దాసరి మహేష్, రేవెల్లి రాజు, గోరేటి భరత్ ,జంగిలి కొండల్, మట్ట భరత్ గౌడ్,పుట్ట శివ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.





## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**మాగనూర్ మే 10 (జనం సాక్షి):**
మా గనూర్ మండల కేంద్రంలో శనివారం నుంచి ప్రారంభం అయిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని జాతర ఏర్పాట్లను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను,అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్. కమిటీ సభ్యులు పుంజనూరు బాలు కే కృష్ణయ్య నాయకులు వాకిటి శ్రీనివాస్ శివరాం రెడ్డి బోయ రవికుమార్ పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం తరలించాలని రాస్తారోకో



**రేవల్లి, మే 10 (జనంసాక్షి)**
గోపాల్ పేట మండల కేంద్రంలో రైతుల వరి ధాన్యం కాంట చేసిన తర్వాత ధాన్యం తరలించడంలో ప్రభుత్వ అసమర్థతను నిరసిస్తూ, అలాగే తరుగు తీయకూడదని గోపాల్ పేట మండల కేంద్రంలో గంట పాటు రైతులు రాస్తారోకో నిర్వహించారు. సంబంధిత అధికారులు వచ్చి హామీ ఇచ్చేవరకు రాస్తారోకో విరమించమని రైతులు, నాయకులు తెలుపగా, సివిల్ సప్లై జిల్లా అధికారి విశ్వనాథం రైతుల దగ్గరికి వచ్చి రోజు నాలుగు లారీలను గోపాల్ పేట గ్రామంలో ధాన్య సేకరణకు పంపుతానని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఆవిష్కరణకు హరీశ్ రావుకు ఆహ్వానం

**- ముదిరాజ్ సంఘం**



**నంగునూరు, మే 10 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకులలో ఏర్పాటు చేసిన కొరవి కృష్ణ స్వామి, సాయన్న విగ్రహాల ఆవిష్కరణకు రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావును పాలమాకుల, జేపీ తండా ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో హరీశ్ రావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావును సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో

**శ్రీరంగాపూర్ మే 10 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఉదాసీనత తరుగు పేరుతో మిల్లర్ల వేధింపులు లారీల కొరత లాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతులు శనివారం వెంకటాపూర్–శ్రీరంగాపూర్ క్రాస్ రోడ్ లో రైతన్నలు రాస్తారోకో చేపట్టారు. దీంతో పెబ్బేరు కొల్లాపూర్ ప్రధాన రహదారిపై వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# సబ్ స్టేషన్‌లో 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**నంగునూరు, మే 10 (జనం సాక్షి)**
మండలంలోని రాంపూర్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఎనిమిది మెగా వోల్ట్ ఆంపియర్ల(ఎంవీఏ) ట్రాన్స్ఫార్మర్‌ను బిగించారు. రాంపూర్, పాలమాకుల, జేపీ తాండా, మగ్దుంపూర్ గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు ఈ సబ్ స్టేషన్‌లో ఐదు ఎంవీఏల ట్రాన్స్ ఫార్మర్ ఉంది. వ్యవసాయ విస్తీర్ణం, వ్యవసాయ బోర్లు పెరగడంతో దీని సామర్థ్యం సరిపోడం లేదు. ఫలితంగాలో ఓల్టేజి ఏర్పడి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. ఫలితంగా పొలా లకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా తయారయింది. సామర్థ్యం సరిపోకపోవడం వల్ల తరచూ విద్యుత్ సరఫరా ట్రిప్ అవుతుండడంతో విద్యుత్తును పునరుద్ధరించడం విద్యుత్ సిబ్బందికి కష్టంగా మారింది. దీనిని దృష్టిలో పెట్టుకుని ట్రాన్స్



ఫార్మర్ సామర్థ్యం పెంచాలని రైతులు చాలా కాలం నుంచి కోరుతున్నారు. విద్యుత్ దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడానికి విద్యుత్ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనలు ఆమోదం పొందడంతో ఎనిమిది ఎంవీఏ సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్ మంజూరయింది. దీంతో ఐదు ఎంవీఏల ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో నూతనంగా మంజూరైన ఎనిమిది ఎంవీఏ సామర్థ్యం కలిగిన ట్రాన్స్ ఫార్మర్‌ను శనివారం బిగించినట్లు టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈఈ చంద్రమౌళి తెలిపారు. ఈ ట్రాన్స్ ఫార్మర్ పెరుగుతున్న విద్యుత్ భారాన్ని తట్టుకుంటుందని డీఈఈ రామచంద్రయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ మారుతి, లైన్ మెన్ సంపత్ రెడ్డి, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది పాల్గొన్నారు. విద్యుత్ ఉపకేంద్రంలో ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచినందుకు బీజేపీ జిల్లా నాయకుడు వాసరి యాదమల్లు ఆధ్వర్యంలో రైతులు టీజీఎస్పీడీసీఎల్ అధికారులు, సిబ్బందిని ఘనంగా సన్మానించి, తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**బిజినేపల్లి మే 10 జనం సాక్షి :**
మండలంలోని పాలెంలోని శ్రీఆలర్మేల్ మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైశాఖ మాసం శనివారం త్రయోదశి పురస్కరించుకొని భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు తెలిపారు. 28 కుటుంబాలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో చేపట్టినట్లు తెలిపారు. సత్యనారాయణ స్వామి కథ విన్న, పూజించిన విశేష ఫలితం ఉంటుందన్నారు. భక్తులు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయని ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయవచ్చని సూచించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు బాలాజీ అన్నదాన సత్రంలో ఉచిత అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆర్చకులు జయ జాంత్, చక్రపాణి, మాజీ దర్మకర్త గాడి సురేందర్, ఆలయ సిబ్బంది బాబయ్య, శివకుమార్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును కలిసిన నాయకులు



**చారకొండ, మే 10 (జనంసాక్షి) :**
బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మండల బీఆర్ఎస్ నాయకులు కలిశారు. సందర్భంగా తుర్కలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకుడు బొడ్డు శ్రీశైలం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కలిసిన వారిలో సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మమోని రమేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ సలీం ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చిలప్ చేడ్, మే 10 జనంసాక్షి :**
రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుది. అజ్జమర్రి గ్రామానికి చెందిన శ్రీధర్ (18) తండ్రి పోచయ్యతో కలిసి సంగారెడ్డి జిల్లా నిజంపూర్ గ్రామానికి బైకుపై వెళ్తుండగా కొండాపూర్ మండలం మల్కాపూర్ హైవే పైన తండ్రి కొడుకును వెనకాల నుంచి వచ్చిన (కంటేనార్) లారీ బైకును వెనుక నుండి ఢీకొట్టడంతో రోడ్డు ప్రమాదంలో శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతి చిన్న వయస్సులో శ్రీధర్ మృతి చెందగా అజ్జమర్రి గ్రామమంతా కన్నీట్టి శోక సంద్రంలో మునిగిపోయింది.శ్రీధర్ మృతితో రోదిస్తున్న కుటుంబీకులను గ్రామస్తులంతా కంటతడి పెట్టుకున్నారు. అజ్జమర్రి గ్రామస్తుడు పన్యాల శ్రీధర్ మరణవార్త తెలుసుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల





సుహాసిని రెడ్డి అక్కడికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. తోటి విద్యార్థులు గంగారం గేటు నుండి అజ్జమర్రి వరకు బైకులపై ర్యాలీగా బయలుదేరారు. తోటి విద్యార్థుల రోదనను తటుకోలేక గ్రామంలో ఒక్కసారిగా కన్నీటి పర్యలతో మృతుడి స్నేహితులు గ్రామ స్థులు శవయాత్రలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి, ధర్మారెడ్డి, రాజిరెడ్డి, ఎంపిటిసి మన్నె మల్లయ్య, వీరస్వామి, చిరంజీవి, గోవర్ధన్, మల్లేష్, మధు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే చర్యలు : షీ టీమ్




**మక్తల్, మే 10 (జనంసాక్షి)**
ఉట్కూర్ మండల కార్యాలయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనీ సమ్మర్ క్యాంప్‌లో ఉన్న విద్యార్థులకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు. సమ్మర్ క్యాంపు నువిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని మహిళలను, విద్యార్థులను ఎవరైనా వేధించిన, శారీరకంగా మానసికంగా బాధపెట్టిన ధైర్యంగా షి టీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఒకవేల సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షీ టీం పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి : సిఐటియు




**జడ్చర్ల, మే 10 (జనం సాక్షి):** కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్‌లో సిఐటియు మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, జిల్లా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆకుల వెంకటేష్‌లు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు గానీ, మాట్లాడే హక్కు గానీ, కనీస వేతనాలు అడిగే హక్కు గాని, లేకుండా చేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చిందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఈనెల 20న జరుగుతున్న సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం సమ్మె పోస్టర్ విడుదల చేశారు. పట్టణ కమిటీ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షులు అలివేలు, దేవమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, శివలీల, యాదమ్మ, గిద్ద శంకర్, నరసింహ, విద్యాసాగర్, పాండు, కురుమూర్తి, యాదయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు, ప్రతి గింజను కొంటాం

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు**



**వనపర్తి బ్యూరో మే 10 జనంసాక్షి** రైతులు అధైర్య పడవద్దని, ప్రతి గింజను కొంటామని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు రైతులకు భరోసా ఇచ్చారు. శనివారం వీపనగండ్ల మండలంలోని కల్వరాల, తూముకుంట, వెలుగొండ వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని, వారం రోజుల్లో ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు.తాలు, గడ్డి, మట్టి లేకుండా నిబంధనల ప్రకారమే వడ్లు ఇవ్వాలని రైతులను సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతికొనుగోలు కేంద్రానికి ఒక లారీ పెట్టాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు.

## రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

**- చారకొండ ఎస్సై శంషుద్దీన్**

**చారకొండ, మే 10 (జనంసాక్షి)** వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై శంషుద్దీన్ హెచ్చరించారు. శనివారం మండల కేం ద్రంలోని జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేసి వాహనదారులు, ప్రయాణికులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు ఆర్సీ, లైసన్స్, ఇన్సూరెన్సు తదితర పత్రాలను వెంట ఉండాలని చెప్పారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.




మద్యం తాగి వాహనాలు నడపడంతో అధికంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. మధ్యంతాగి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయన్నారు. వాహనాల తనిఖీల్లో హెచ్ సి తిరుమల్ రావు, పీసీలు మల్లేష్, వేణుకుమార్, మహేష్ ఉన్నారు.

## వరిగడ్డి దగ్ధం

**- రైతుకు రూ.2 లక్షలు నష్టం**

**- ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి**

**మల్దకల్ మే10(జనంసాక్షి)** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామానికి చెందిన రైతు ఎద్దుల గుండన్న శనివారం కృష్ణా నది పరివాహక ప్రాంతం నుంచి ట్రాక్టర్ వరిగడ్డిని ఏల్కూరు గ్రామానికి తీసుకొని వస్తుండగా చొప్పదొడ్డి దగ్గర వనగిరి ట్రాక్టర్కు తీగలు తగిలి ప్రమాదానికి గురైంది. వరిగడ్డికి నిప్పంటుకోగా ఇరుగుపొరుగువారు వచ్చి మంటలు ఆర్పేశారు. ఎవరికి గాయాలు కాలేదు. ట్రాక్టర్ గడ్డితోపాటు పరికరాలు కాలడంతో రెండు లక్షల వరకు ఆస్తి నష్టం వాటిలిందని రైతు తెలిపారు.



## శాస్త్రోకంగా శనేశ్వర స్వామికి అర్చనలు

**బిజినేపల్లి మే 10 జనం సాక్షి** సార్థసప్త జేషామాత సమేత శనేశ్వర స్వామికి భక్తులు శాస్త్రోక్తంగా తిల తైలాభిషేకాలు భక్తిశ్రద్ధలతో చేసారు. మండలంలోని నంది వడ్డెమాన్లోని నం దీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని శనైశ్వర స్వామికి శనిత్రయోదశి పురస్కరించుకొని శనివారం భక్తులు నల్లని వస్త్రాలు ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ వి.గోపాల్ రావు, ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమరం విశ్వనాథ శాస్త్రి తెలిపారు. శనేశ్వర స్వామిని పూజించిన, ఆరాధించిన విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలం నాటి బ్రహ్మసూత్రం ఉన్న పరమశివుడికి భక్తులు సామూహిక రుద్రాభిషేకాలు, అర్చనలు చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



కల్లకుండా అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉచితంగా అల్పహారం, తాగునీటిని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కెంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య, వీరశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, అలయ్య ఆర్చకులు గవ్వమరం శాంతి కుమార్, ఉమామహేశ్వర్, మల్లికార్జున్, సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నడిపించే దీపం అమ్మ..

**తొలిగురువుగా ఆమె అందరికీ స్ఫూర్తి**

**తల్లి ప్రోత్సాహంతో జీవితంలో ఎదిగిన వారెందరో**

**అమ్మ మాట..బంగారు బాట**

**కుమారులారా ! తల్లిదండ్రులను పంచుకోకండి**

**ప్రేమని పంచండ్ని నేడు మాతృదినోత్సవం**

**రాజోలి, మే 10 (జనంసాక్షి) :** కనిపించే దైవం అమ్మ. ఆత్మీయత, అనురాగం, త్యాగానికి చిరునామా ఆమె.. అమ్మ పిలుపులోని కమ్మదనం, తీయదనం మాటల్లో చెప్పలేనిది. బుడి బుడి అడుగుల నుంచే నడతను ఆ తర్వాత భవితను నిర్దేశించేది అమ్మే. ఏ చిన్న తప్పు చేసినా కరుణించి కడుపులో దాచుకుని కనికరించే మాతృమూర్తి ఆమె. కన్నపేగుకు ఏ చిన్న కష్టమొచ్చినా తల్లిడిల్లిపోతుంది. భగవంతుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మను సృష్టించాడని పెద్దలంటారు. అది అక్షరాలా నిజమని వేరే చెప్పనక్కర్లేదు. లోకాన్ని పరిచయం చేసే తొలి గురువుగా, మార్గదర్శిగా ప్రతి అడుగులో అన్నీ తానవుతుంది అమ్మ. బిడ్డకు జన్మనివ్వడానికి చచ్చిపుడుతుంది. పొత్తిళ్లల్లో పసికందును చూసి ప్రసవ వేదననూ మరిచిపోతుంది. అలాంటి మాతృదేవతలం దరికీ నేడు మాతృదినోత్సవం సందర్భంగా వందనం. అమ్మ ఇచ్చిన ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని అందుకుని జీవితంలో ఎదిగిన వారి అభిప్రాయాల మాలికతో 'జనంసాక్షి ' ప్రత్యేక కథనం.అమ్మ ఆణిముత్యం, అమ్మ ప్రేమ మధురం, అమ్మ ఒడిలో దొరికే చల్లదనం ఎక్కడ దొరకదు. నవ మాసాలు కడుపులో మోసి పురిటి నొప్పులను భరించి, ప్రసవ వేదన పడి, జన్మనిచ్చిన పిల్లలను చూసి పులకరించి పోతూ..ఆడజన్మకు సార్థకత వచ్చిందని తరించిపోతుంది అమ్మ. జన్మనిచ్చిన బిడ్డలకు ఆమె రక్తాన్ని పాలుగా మార్చి పిల్లల ఆకలి తీర్చుతూ..గోరుముద్దలు తినిపిస్తూ వెన్న మనసుతో ఆప్యాయంగా అనురాగముగా లాలిస్తూ అమృతం అందిస్తుంది. అడగకుండానే పిల్లల అవసరాలను తీర్చగలిగేది అమ్మ పిల్లలు అంబాడటం తప్పటడుగులు వేయడం బుడిబుడి నడకలు చిటికెన వేలు ఊత ఇచ్చి తోడుగా నడిచేదే అమ్మ. పిల్లలకు లాల పోసి, నుదుటిపై నల్లని బొట్టు పెట్టితొట్టిలో వేసి సాంబ్రాణి పొగ పెట్టి ఊయల పాట పాడుతూ నిద్ర పుచ్చుతుంది అమ్మ. అమ్మ మనసు మంచుకంటే పవిత్రమైనది. పొత్తిళ్లలోని పసిపాప సైతం నోరార పిలువగలిగే అంత లలితమైన పదం అమ్మ. అమ్మకు అమ్మ పదానికి వెలకట్టలేము్న సృష్టిలో అమ్మను మించిన దైవం లేదువృద్ధాప్యంలో కూడా అమ్మ తమ పిల్లల మీద ప్రేమ చూపుతుంది. కడుపు మార్చుకొని పిల్లలకు తినిపిస్తుంది. సృష్టిలో అమ్మను మించిన దైవం లేదనేది నగ్న సత్యం. అమ్మ మంచి మార్గాన్ని చూపిస్తుంది. కష్టపడి చెమటోర్చి పిల్లలను చదివించి ప్రయోజకులను చేస్తుంది. తన పిల్లలు ఎదగాలని నలుగురిలో గౌరవముగా బతకాలని చూస్తుంది. సృష్టికి మూలం అమ్మ. భూదేవికి ఉన్నంత ఓర్పు అమ్మకు మాత్రమే ఉంటుంది. పిల్లలు ఎన్ని కష్టాలు పెట్టిన చిరునవ్వుతో ఆస్వాదిస్తుంది. పిల్లల కంటిలో నలుసు పడిన, కాలుకు ముళ్ళు గుచ్చుకున్న జ్వరం వచ్చిన విలవిలలాడుతుంది అమ్మ మనసు. అమ్మ ఏ స్థాయిలో ఉన్న పిల్లలను మంచిగా ప్రేమగా ఆప్యాయంగా అనురాగముగా చూసుకుంటుంది. అమ్మలోని గొప్పతనం వర్ణనాతీతం. నేటి కుమారులారా ! తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పాలుపంచుకోకండి! ఇద్దరినీ కలిసి జీవించే విధంగా ప్రేమగా చూసుకోండి. చివరి మజిలీలో ప్రేమను పంచండి. ఆస్తుల కోసం అమ్మలను నాన్నలను వేధించకండి. తల్లిదండ్రుల ప్రేమ ఉన్నప్పుడు అర్థం కాదు. పోయిన తర్వాత అర్థమవుతుంది. కానీ అప్పుడు ఏమీచేయలేం. అందుకే మాతృదినోత్సవ సందర్భంగా ఇప్పటినుంచైనా అందరూ తల్లిదండ్రులను ప్రేమించండి.

## ధాన్యం కొనుగోలు చేయాలి

**రైతుల ఆందోళన**

**చిన్నంబావి మే 10 జనం సాక్షి** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అవస్థలు పడుతున్నారు. కొనుగోళ్లలో, ధాన్యం ఎగుమతి విషయంలో అలసత్వం ప్రదర్శిస్తుండడంతో రైతులు ఆందోళనకు దిగారు. ధాన్యం కొనుగోలు చేయాలని చిన్నంబావి మండలం వెలగొండ గ్రామంలో రైతులు ప్రధాన రహదారిపై ధర్నాకు బైఠాయించారు. గంటపాటు కొనసాగించిన ధర్నాలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానిక ఎస్సై జగన్ మోహన్ ధర్నా స్థలానికి చేరుకొని రైతులను సముదాయించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో ధర్నాను విరమించారు. తరువాత అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వరి కొనుగోలు కేంద్రం దగ్గరికి చేరుకుని పరిశీలించడం జరిగింది. రైతులు అధైర్యపడవద్దని వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అన్నారు. గత కొన్ని రోజులుగా వడ్లను కొనడం లేదని అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోతుందని అక్కడ ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామంలో రైతులు అందరు కలిసి పాల్గొన్నారు.






# ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుంది

**అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**వీపనగండ్ల, మే 10 (జనం సాక్షి )**
వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు పరిధిలోని కల్వరాల, తూముకుంట చిన్నంబావి మండల పరిధిలోని వెల్లగొండ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు యాసంగి కాలంలో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని రైతులు అధైర్య పడవద్దు అన్నారు. నిబంధనల ప్రకారం తాలు మట్టి లేకుండా రైతులు కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని ఉంచాలని విజ్ఞప్తి చేశారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన లారీ లో వెంటనే ధాన్యాన్ని తరలించాలని కొనుగోలు కేంద్ర సభ్యులకు తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులతో మాట్లాడి రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# భాజపా అధ్యక్షుడిగా సంతోష్ నియామకం



**పాపన్నపేట,మే 10(జనంసాక్షి):**
పాపన్నపేట మండల భాజపా అధ్యక్షుడిగా వడ్ల సంతోష్ నియామకం అయ్యారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు జిల్లా భాజపా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ శనివారం నర్సాపూర్ పార్టీ కార్యాలయంలో ఈనియామక పత్రం ఆయనకి అందజేశారు. ఈసందర్బంగా నూతన అధ్యక్షుడు వడ్ల సంతోష్ మాట్లాడుతూ..పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.,ాగంగా మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్,నాయకులు శంకరయ్య ఉన్నారు.

# కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి..

**పాపన్నపేట,మే 10(జనంసాక్షి):**



కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఓ వ్యక్తి మృతి చెందాడు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నారం గ్రామానికి చెందిన జనుముల శివరాములు (35)వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శనివారం గ్రామ శివారులోని కొత్తకుంట వద్ద ఉపాధి హామీ పనుల కోసం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అందరూ కలసి వెళ్లారు. అందరూ పనులు చేస్తుండగా శివరాములు కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలో ఉన్న వాటర్ షెడ్ చెక్ డ్యాం వద్దకు వెళ్ళాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు. అతను తిరిగి రాక పోయేసరికి కుటుంబీకులు చెక్ డ్యాం వద్దకు వెళ్ళి చూడగా ఒడ్డున చెప్పులు,దుస్తులు కనిపించాయి. నీటిలో గాలించగా మృతదేహం లభ్యమైంది. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి భార్య పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# ఆర్మీ జవాన్లకు సెల్యూట్

**-మాజీ ఉపసర్పంచ్ బి,రామకృష్ణ**



**మహమ్మదాబాద్ మే10 (జనంసాక్షి):**
ఉగ్రవాదులపై భారత సైన్యం ప్రతి దాడులు చేయడం హర్షణీయమన్నారు. ఇది దేశానికి గర్వకరమని బిఆర్ఎస్,మాజీ ఉపసర్పంచ్ బి. రామకృష్ణ అన్నారు. అనంతరం భారత సైన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకుని ప్రతి నిర్ణయాలకు పార్టీలతో కులాలతో సంబంధం లేకుండా మద్దతు తెలపాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి75 సంవత్సరాలు పూర్తయిన పాకిస్తాన్‌తో మన దేశానికి ఇబ్బందులు తప్పట్లేదు అని ఆవేదనవ్యక్తం చేశారు. సరిహద్దుల్లో వీరమరణం పొందిన ఆర్మీజవాన్ మురళినాయక్ మృతిపట్ల సంతాపం తెలియజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఐజేయు అంతిమ లక్ష్యం

**- తెలంగాణలో జర్నలిస్టుల సమస్యలపై అద్భుత ఫలితాలు**
**- జర్నలిస్టుల కుటుంబాలకు రూ.22 కోట్ల సహాయం**
**- టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి**

**వనపర్తి బ్యూరో మే 10 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం టి యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్రంలోని అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ పెద్దపీట వేస్తూ ముందుకు సాగుంతోంది. దాదాపు 67 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సుదీర్ఘకాలం జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తూ జర్నలిస్టుల హక్కులను డిమాండ్లను సాధించుకోవడంలో ముందంజలో ఉంది తెలంగాణ రాష్ట్రంలో విడతలవారీగా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి మంజూరు చేసిన 42 వేల కోట్ల రూపాయలకు బ్యాంకుల నుంచి వస్తున్న వడ్డీని జర్నలిస్టుల కుటుంబాలకు ఖర్చు చేయడం విశేషం. ఫిక్స్ డిపాజిట్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమ నిధి వడ్డీ డబ్బులను దాదాపు ఇప్పటివరకు 22 కోట్ల రూపాయలను వివిధ కారణాల చేత విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టు కుటుంబాలు వివిధ ప్రమాదాలతో గాయపడ్డ కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడమే కాక మరణించిన జర్నలిస్టు కుటుంబంలో భార్యకు నెలకు రూ.3,000 పెన్షన్ ఐదు సంవత్సరాలపాటు చెల్లిస్తూ జర్నలిస్టుల పిల్లలకు ట్యూషన్ ఫీజు కింద ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం టియుడబ్ల్యూజె (ఐజేయు) అంతిమ లక్ష్యంగా పనిచేయడం జర్నలిస్టు కుటుంబాలలో వెలుగులు నింపుతుంది. తెలంగాణ టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాసత్‌అలీ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు బాధ్యతగా భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని నింపడంలో ఆయన కృషి పలువురు జర్నలిస్టులు అభినందిస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి జర్నలిస్టుల సమస్యలు మరుగున పడిపోయాయని ఇటీవల రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో జర్నలిస్టుల సమస్యలను ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ ఇప్పటికీ అమలు చేయకపోవడం వల్ల టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాసత్‌ఆలీతో పాటు రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పలు జర్నలిస్టు సమస్యలపై చర్చించారు.



అంతే కదా రాష్ట్రంలో దాదాపు 38 మంది జర్నలిస్టు కుటుంబాలు ఇటీవల వివిధ కారణాల చేత మరణించడం కొంతమంది జర్నలిస్టులు అనారోగ్యాలకు గురైన కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేయించడంలో టియుడబ్ల్యూజే యూనియన్ పాత్ర కీలకం ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పడి 16 నెలల సమయం గడిచినా కూడా జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి దృష్టికి యూనియన్ నాయకులు తీసుకపోవడం హర్షించదగ్గ విషయం రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులను ఇప్పటివరకు ఇవ్వకపోవడం గతంలో ఉన్న కార్డులను రెన్యువల్ పేరుతో కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా అర్హులైన జర్నలిస్టు కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకపోవడం జరిగింది. తెలంగాణ ప్రెస్‌అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై మంత్రికి వినతి పత్రాన్ని కూడా ఇచ్చారు. నేటి సమాజంలో జర్నలిస్టుల వృత్తి అత్యంత కీలకమైనప్పటికీ గత ప్రభుత్వాల అసమర్థత వల్ల జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ప్రాణాలను లెక్కచేయకుండా తమ వృత్తి ధర్మాన్ని న్యాయంగా జీతభత్యాలు లేకుండా నిర్వర్తిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్నది ఉన్నట్లు లేనిది లేనట్లు పత్రికల ద్వారా టీవీ ప్రసారాల ద్వారా తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం ముఖ్యంగా గ్రామీణ మండల కేంద్రాలలో నియోజకవర్గాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఆటుపోటులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి జర్నలిస్టుల ను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) ఈ రాష్ట్రంలో ఏకైక జర్నలిస్ట్ యూనియన్ గా పేరు పొందుతుంది. ఎంతోమంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తూ తమ జీవితాలను తమ వృత్తికి అంకితం చేస్తున్న జర్నలిస్టుల పట్ల మానవత దృక్పథంతో ఆదుకోవడంలో జర్నలిస్టు సంఘం (ఐ జేయు)కే దక్కింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇప్పటివరకు 12 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం రాష్ట్ర కార్యదర్శి మధు గౌడు కృషి పట్టుదలతో ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవడం విశేషం. దశాబ్దాల కాలం నుంచి జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులకు అరికట్టేందుకు నిరోధక హై పవర్ కమిటీతో పాటు వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ వెజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైమాక్షిక కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని యూనియన్ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. దేశంలో ఇతర రాష్ట్రాలలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో ఐజేయు యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు అద్భుతంగా అమలవుతున్నాయి. అందువల్లనే తెలంగాణ లో జర్నలిస్టుల సంక్షేమం భేష్‌గా ఉందని చెప్పవచ్చు. హైదరాబాదులో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఐజెయు అధ్యక్షులు విరాసత్ అలీ. ప్రధాన కార్యదర్శి కె.రామ్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్ చిన్న మధ్యతరహా పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు. తదితర జర్నలిస్ట్ బృందం కలిసి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. అనుక్షణం మీకోసం మేమున్నాం అంటూ తెలంగాణ ఐ జెయూ జర్నలిస్టు సంఘం జర్నలిస్టుల కష్టాలలో నష్టాలను తెలుసుకొని పరిష్కరించడంలో తమకంటూ చాటిలేరని ముందుకు సాగడం గర్వించదగ్గ విషయం ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో జర్నలిస్టుల కోసం టియుడబ్ల్యూ (జేఐయు) కృషి చేయాలని తెలంగాణలోని జర్నలిస్టు లోకం కోరుకుంటుంది.

# వెట్టి చాకిరి..




తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నేతలు వెట్టిచాకిరి నుంచి విముక్తి చేసి, పార్ట్ టైం స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేస్తామని గొప్పగా చెప్పారు.

రాష్ట్రం ఏర్పాటైతే కాంట్రాక్టు, పార్ట్ టైం అనేదే ఉండదని అందరినీ రెగ్యులరైజ్ చేస్తామని నమ్మబలికారు. దాంతో స్వరాష్ట్రం ఏర్పాటైతే తమ బతుకులు బాగు పడుతాయని స్వీపర్లు గంపెడాశలు పెట్టుకొని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. చిరుద్యోగులైనప్పటికీ సకల జనుల సమ్మె చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకో లేదు. దీంతో వారి ఆశలన్నీ వమ్ము అయ్యాయి. రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, తమను ఆదుకోవాలని స్వీపర్లు చేస్తున్న విన్నపాలు అరణ్య రోదనగానే మిగిలిపోతున్నాయి. ఆర్థిక సమస్యలు వెంటాడి వేధిస్తున్నా, కుటుంబాలు అతలాకుతలం అవుతున్నా ఉద్యోగంలో కొనసాగుతున్న రాష్ట్రంలోని పార్ట్ టైం స్వీపర్ల (కాంటింజెంట్ ఉద్యోగుల) దీన స్థితి ఇది1979 నుంచి 1989 వరకు పాఠశాలల అవసరాల దృష్ట్యా స్వీపర్ పోస్టులు మంజూరు చేసి భర్తీ చేశారు. అలా నియామకమైన వారిలో మెజారిటీ స్వీపర్లు ఇప్పటికే రిటైరయ్యారు. కొందరు సర్వీస్‌లో ఉండగానే చనిపోయారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు మూడు వేల మంది వరకు పార్ట్ టైం స్వీపర్లు (పీటీఎస్) జిల్లా, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్నారు. వీరికి 1979లో నిర్దేశించిన జీతం నెలకు 75 రూపాయలే. పదేళ్లకు వీరి జీతం రూ.150. ఆ తర్వాత 1991లో రూ.350, 1994లో రూ.500, 2003లో రూ.780, 2006లో రూ.1,071, జులై 2008లో రూ. 1,298కి పెంచారు. డిసెంబర్ 2010లో రూ.1623కి, సెప్టెంబర్ 2019 నుంచి రూ.4000కి పెంచి, 15 జూన్, 2021 నుంచి నెలకు 5200 రూపాయలు చెల్లిస్తున్నారు.

**కనీసం ఉన్నా వేతనాలు సక్రమంగా రావడం లేదు**

అదికూడా నెల నెలా ఇవ్వడం లేదు. ఏ మోడు నెలలకో, ఆరునెలకో ఒకసారి చెల్లిస్తున్నారు. రెగ్యులర్ ఆఫీస్ సబార్డినేట్స్(అటెండర్లు)కు ఏ మాత్రం తీసిపోకుండా విధులు నిర్వహించే స్వీపర్లకు చెల్లించే వేతనం రోజుకు 173 రూపాయల 33 పైసలు. నైపుణ్యం లేని దినసరి కూలీలు సైతం రాష్ట్రంలో రోజుకు రూ.600 నుంచి రూ.1000 పొందుతున్న ఈ రోజుల్లో పార్ట్ టైం స్వీపర్లకు ప్రభుత్వం ఇస్తున్న వేతనం ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

కనీస వేతనాల చట్టం ప్రకారం చూసినా స్వీపర్లకు ఎంతో అన్యాయం జరుగుతోంది. ప్రతిరోజు ఉదయం ఏడు గంటలకే తాళం తీసి ఆవరణ, గదులు మూత్రశాలలు, మరుగుదొడ్లు, శుభ్రం చేయడంతో పాటు, మంచినీటి ఏర్పాటు, గంట కొట్టడం,చివరకు అందరూ వెళ్ళిపోయాక తాళం వేసుకునే వరకు వీరు పనులు చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉండే ఏ సౌకర్యమూ స్వీపర్లకు లేదు. సెలవులు లేవు. అత్యవసర పరిస్థితి ఉండి లీవ్ పెడితే, ఆ మేరకు వేతనంలో కోతే! మెడికల్ రీయింబర్స్మెంట్ స్కీం, నగదు రహిత వైద్యానికి అర్హులు కారు. పీఆర్సీలు ఉండవు. కరవు భత్యం, అలవెన్సుల ఊసే లేదు. దురదృష్టవశాత్తు స్వీపర్ చనిపోతే, ఆ కుటుంబం రోడ్డున పడాల్సిందే. జీవిత భాగస్వామి, పిల్లలకు పెన్షన్ రాదు. కారుణ్య నియామక పథకం వర్తించదు. తనపై ఆధారపడిన కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వరు. రిటైరైతే పెన్షనరి బెనిఫిట్స్ వర్తించవు. అసలు ప్రభుత్వం దృష్టిలో స్వీపర్లు ఎలాంటి హక్కులు లేకుండా ఇచ్చింది పుచ్చుకునే నెల జీతగాళ్ళు మాత్రమే. ఏ విధమైన సౌకర్యాలు లేకపోయినా, అనేక ఇబ్బందులు ఉన్నా భవిష్యత్తులో తమకు రెగ్యులర్ స్కేలు వస్తుందనే ఒకే ఒక ఆశతో మాత్రమే వారు పని చేస్తున్నారు. వీరిలో చాలామంది బడుగు బలహీన వర్గాలకు చెందినవారే. వారిలోనూ చాలామంది దివ్యాంగులు ఉన్నారు. పంటి బిగువున బాధలను భరిస్తూ ఉద్యోగంలో కొనసాగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్వీపర్లు రోజుకు నాలుగు గంటలు మాత్రమే పనిచేయాలి. ఆ తర్వాత వారు మరేదైనా పార్ట్ టైం పని చేసుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం. పార్ట్ టైం పనులు ఎక్కడ దొరుకుతాయి? పార్ట్ టైం ఉద్యోగం చేసే సంస్కృతి, ఆ పని విధానం మన దగ్గర ఉందా? అయినా, వారు పేరుకే పార్ట్ టైం ఉద్యోగులు పని మాత్రం ఫుల్ టైం చేయాల్సిందే. వారితో మూడు, నాలుగు దశాబ్దాల నుంచి అరకొర జీతాలు చెల్లిస్తూ స్వీపర్లతో గొడ్డుచాకిరీ చేయిస్తున్నారు. 1993 నవంబర్ 25 నాటికి 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి, అటెండర్లుగా నియమించాలని 22 ఫిబ్రవరి, 1994 న ఉమ్మడి రాష్ట్రంలో 212 జీవో జారీ అయింది. ఈ జీవో ప్రకారం రెగ్యులర్ స్కేల్ పొందడానికి అర్హత కల్గిన స్వీపర్లు వెయ్యి మందికి పైగానే వివిధ జిల్లాల్లో ఉన్నారు. జీవో జారీ అయి మూడు దశాబ్దాల పుణ్యకాలం గడిచినా నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదు. జీవో జారీ అయ్యేనాటికి నిర్ణీత సర్వీసును పూర్తి చేయలేదు అనే సాకుతో తెలంగాణాలోని పార్ట్ టైం స్వీపర్లను పక్కన పెట్టేశారు. ఆంధ్ర ప్రాంతంలోని పార్ట్ టైమ్ స్వీపర్లను మాత్రమే క్రమబద్ధీకరించినట్లు అప్పట్లో ఆరోపణలు ఉన్నాయి. ఓ వైపు వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు లేరు. కనీసం గంట కొట్టే దిక్కులేక పాఠశాలలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. హెడ్మాస్టర్లు, టీచర్లే గంట కొట్టే దుస్థితి రాష్ట్రంలోని వందలాది స్కూళ్లలో ఉంది. మరో వైపు స్వీపర్లను మాత్రం అటెండర్లుగా నియామకం చేయడం లేదు. ఇంత అన్యాయం మరెక్కడైనా ఉంటుందా? పైగా, స్వీపర్లకు అటెండర్లుగా నియమించడానికి అదనపు గ్రాంటు అవసరమే లేదు. ఖాళీ అటెండర్ పోస్టులకు కూడా ప్రభుత్వం ఏటా బడ్జెట్‌లోనే జీతాల గ్రాంటు కేటాయిస్తుంది కాబట్టి, ఆ గ్రాంటు నుంచే వేతనాలు చెల్లించవచ్చు. అదనంగా ఒక్క నయా పైసా భారం పడకుండా స్వీపర్లను ఆదుకునే వీలున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం స్వీపర్లకు అంతులేని ఆవేదన కలిగిస్తోంది. యూనివర్సిటీ విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినా, ఆర్థికంగా భారమైనా, కోర్టు తీర్పులు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించిన గత ప్రభుత్వం, చిరుద్యోగులైన స్వీపర్ల గోడు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాదు. వీరి రెగ్యులరైజేషన్ కోసం ఎలాంటి అడ్డంకులు లేక పోయినా పార్ట్ టైం స్వీపర్ల పట్ల కనికరం చూపించలేదు. తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు 2023 మే 17వ తేదీన ఆర్సీ నం.176/ఈ ఎస్ఎస్టీ-1/2022 ఉత్తర్వుల ద్వారా రాష్ట్రంలోని స్థానిక సంస్థలు, ప్రభుత్వం పాఠశాలల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్ స్వీపర్ల వివరాలతో కూడిన సమాచారాన్ని పంపాలని ఆదేశించారు. అయినప్పటికీ తదుపరి చర్యలు మృగ్యమయ్యాయి.



పాఠశాలల్లో స్వీపర్లు 30, 40 ఏండ్ల నుంచి పని చేస్తున్నారు. రిటైర్‌మెంట్ సమీపిస్తున్నా ఉద్యోగ భద్రత కరువైందని వాపోతున్నారు. 2018 ముందు వరకు స్వీపర్లు పాఠశాలల్లో రెండు పూటలా(ఉదయం నుంచి సాయంత్రం వరకు) విధులు నిర్వహించేవారు. ప్రధానోపాధ్యాయులు రెండు పూటలా హాజరు వేసే వారు. దీంతో కొందరు స్వీపర్లు ఫుల్ టైం పని చేస్తున్న పాఠశాల నుంచి సర్వీస్ ధ్రువ పత్రాలు తీసుకుని సర్వీసు రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో కోర్టు ఉత్తర్వులు తెచ్చుకున్న కొన్ని జిల్లాల్లోని స్వీపర్లను ప్రభుత్వం రెగ్యులర్ చేసి రెగ్యులర్ స్కేల్ వర్తింప జేస్తూ నెలకు రూ.27 వేల వేతనం పొందుతున్నారు. కోర్టుకు వెళ్లని వారికి రెగ్యులర్ స్కేలు వర్తింపజేయలేదు. సర్వీసు ధ్రువ పత్రాలను ఇచ్చిన ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం సోకాజు నోటీసులు జారీ చేసింది. ఎవరు కూడా సర్వీసు ధ్రువ పత్రాలను స్వీపర్లకు ఇవ్వవద్దని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రధానోపాధ్యాయులు ఎవరు కూడా సర్వీసు ధ్రువపత్రాలను స్వీపర్లకు ఇవ్వడం లేదు. దీంతో మిగిలిన వారు కోర్టుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. 2018 అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వీపర్లను పార్ట్‌టైం ఉద్యోగులుగా గుర్తిస్తూ మధ్యాహ్నం 12 గంటల వరకు పాఠశాలల్లో పనులను చేయించుకోవాలని విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స్వీపర్లు పాఠశాలల్లో రోజంతా పనిచేసినా కేవలం మధ్యాహ్నం 12 గంటల వరకే గుర్తిస్తున్నారు. ఒక్కపూట మాత్రమే హాజరు వేస్తున్నారు. పార్ట్‌టైం సిబ్బంది అయినందున రెగ్యులరైజ్‌కు అర్హులు కారనే సాంకేతిక కారణాలను చూపి ప్రభుత్వం స్వీపర్లను రెగ్యులరైజ్ చేయకుండా సాకులు చెబుతోంది. స్వీపర్లలో కొందరు వారి తాతలు, తండ్రుల నుంచి వారసత్వంగా ఇదే పని చేస్తున్నారు. స్వరాష్ట్రం ఏర్పడినా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు.

ఉద్యోగ సంఘాలు తమ సమస్యల పట్ల చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని స్వీపర్లు ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగుల డిమాండ్‌ను ప్రభుత్వం ముందు పెట్టి ప్రజల మద్ధతు పొందుతున్న సంఘాలు తమ సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం లేదని వాపోతున్నారు. గత్యంతరం లేక 50 రోజులకు పైగా రెగ్యులర్ స్కేల్ వర్తింపజేయాలని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. నిజానికి జిల్లాల్లో ఖాళీగా ఉన్న అటెండర్ పోస్టులను స్వీపర్లకు రెగ్యులర్ స్కేలు మంజూరుతో భర్తీ చేస్తే సగం సమస్య పరిష్కారం అవుతుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అటెండర్లు లేని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పోస్టులు శాంక్షన్ చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఇక 212 జీవో పరిధిలో లేని స్వీపర్లకు రెగ్యులర్ స్కేల్ మంజూరుకు అవసరమైతే జీవోను సవరించి అయినా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అయితే ఇది ముఖ్యమంత్రి స్వయంగా చొరవ తీసుకుంటేనే సాధ్యమవుతుంది. ఈ చర్యతో ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ల కొరత కూడా తీరుతుంది. అలాగే ఎలాంటి పెన్షన్, ఇతర బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఉద్యోగ విరమణ చేయించి ఖాళీ చేతులతో ఇంటికి పంపించిన స్వీపర్లపై కాస్తయినా కనికరం చూపి వారికి ఆర్థిక సహాయం చేయాలి. ఇప్పటికైనా వారి సమస్య పరిష్కారానికి ఉద్యోగ సంఘాలు చొరవ తీసుకోని వారికి అండగా నిలచి సమస్యను వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళాలి. రాష్ట్రంలో వీఆర్ఏలకు రెగ్యులర్ స్కేల్, ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసి ఆ కుటుంబాల్లో వెలుగులు నింపిన గత ప్రభుత్వం తమ దయనీయ స్థితిని పట్టించుకోలేదు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైనా మానవీయ కోణంలో, సానుభూతితో పరిశీలించాలి. పార్ట్ టైం స్వీపర్లకు సత్వరం రెగ్యులర్ స్కేల్ మంజూరు చేసి ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.